


# సూర్య అన్నమయ్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం | 29 సెప్టెంబర్ 2025

పేజీలు 8




## తోగూరుపేట అభివృద్ధికి చేయూత అందిస్తా

### -దాచాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆదివారం నందలూరు మండలం తోగూరుపేట గ్రామస్తుల ఆహ్వానం మేరకు దాచాలమ్మ అమ్మవారిని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చమర్తికి గ్రామంలో ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం దాచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. అమ్మవారి కృప మిగతా 2లో








## హత్యరాల వైభవం నలుదిశలా వ్యాపిస్తాం

-హత్యరాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం

-ఆలయ కమిటీని సన్మానించి చమర్తి,పోతుగుంట,సాయి లోకేష్

-రుద్రాభిషేకంలో పాల్గొన్న కూటమి నాయకులు -ఘనస్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు

2 లో



### భక్తులకు గౌరీపూజ అలంకారంతో దర్శనం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక ఆర్యవైశ్య సమాజంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యక పరమేశ్వరి దేవి వన విహారిని దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రైల్వేకోడూరులోని ఆర్యవైశు ్యలందరూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి ,ఆర్యవైశ్య సమాజం, కన్యకా పరమేశ్వరి దేవస్థానం సభ్యులందరూ పాల్గొనడం.





## తోగూరుపేట అభివృద్ధికి చేయూత అందిస్తా

**(మొదటి పేజీ తరువాయి)** ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉండాలని ఆయన ప్రార్థించారు. తోగురుపేట గ్రామస్తులు చమర్తి దృష్టికి పలు విషయాలు తీసుకు వచ్చారు. వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు, ఇండ్ల పట్టాలు అడగడంతో ఆయన సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వంలో మీ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన వారికి హామీఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ శ్రీరామరక్ష

**- జావీద్ కార్స్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్ల పంపిణీ**

**- హాజరైన ఎమ్మెల్యే తనయుడు,యువనేత జునైద్ అక్బరి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు,యువనేత జునైద్ అక్బరి పేర్కొన్నారు. ఆదివారం అమ్మ చెరువుమిట్ట సమీపంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద జావిద్ కార్స్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జునైద్ అక్బరీ ముఖ్యఅతిథిగా హాజరై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తమ ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. అనుకోని ప్రమాదాలుసంభవించినప్పుడు హెల్మెట్ రక్షిస్తుందన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లపై అవగాహన కలిగించి ఉచితంగా హెల్మెట్లను అందజేసిన జావిద్ కార్స్ జునైద్ అక్బరీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సలీం బాషా,జావీద్,గన్ మెన్ షరీఫ్,ఆర్ఎస్ షంషీర్,రాగినేని రఘుపతి నాయుడు,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,కొరముట్ల నాగరాజు,రామిశెట్టి రెడ్డి కేశవ,జి.వి నాయుడు,జాఫరున్నిసా,కవిత,పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన వైసీపీ నాయకులు

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో కురబలకోట మండలం తెట్టు గ్రామంనికి చెందిన వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కురబలకోట మండల అధ్యక్షుడు గుర్రాల మనోజ్, శెట్టి రాజేష్, భరత్ నాయక్, రమేష్ నాయక్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు,జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కల్యాణ్ ఆశయాలను పార్టీ సిద్దాంతాలు నచ్చి చేరమని ,తెట్టు గ్రామంలో జనసేన పార్టీనీ ప్రజలలోకి బలంగా తీసుకేతామిని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని చెప్పారు... ఈ కార్యక్రమంలో మార్జొల్ల సుదర్శన్,షోరూం సురేంద్ర, పవన్ రెడ్డి, అనీల్,భారత రెడ్డి, గల్లా అంజి, సుధీర్, పూల చంద్ర ,వినోద్,నరేంద్ర ,రుక్మనాథం , మధు మరియు నాయకులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.






# హత్యరాల వైభవం నలుదిశలా వ్యాపిస్తాం

**-హత్యరాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం -ఆలయ కమిటీని సన్మానించి చమర్తి,పోతుగుంట,సాయి లోకేష్**

**-రుద్రాభిషేకంలో పాల్గొన్న కూటమి నాయకులు -ఘనస్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు**









**రాజంపేట,మేజర్ న్యూస్:**హత్యారాల వైభవాన్ని రాష్ట్రం నలు వైపుల వ్యాపించేలా కృష చేస్తామని, హత్య రాల పుణ్య క్షేత్రాన్ని కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం కూటమి నాయకులు శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, జనసేన పార్లమెంట్ నాయకులు అతికారీ కృష్ణతో కలిసి రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం నూతన ఆలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన హత్యరాల పుణ్యక్షేత్రాన్ని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రీతేశ్వర స్వామి దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటామని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాలలో భక్తి భావం కలిగేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రం అభివృద్ధి పవిత్ర బాధ్యతగా తీసుకొని పనిచేస్తామని, అన్నివిధాలా సహకారం అందిస్తామని తెలియజేశారు. అంతకముందు కూటమి నాయకులను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు.







# చెప్పలి వారి నిఖా వేడుకకు హాజరైన ముక్కా రూపానంద రెడ్డి



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపోడు గ్రామానికి చెందిన చెప్పలి చెన్నయ్య, ఖైరూన్ కుమారుడు బరుర్దార్ చాంద్ బాష, నూర్ -ఇ-చపిల నిఖా వేడుకకు చెన్నరాజుపోడు, బిసి కాలనిలోని వారి స్వగృహం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి హాజరైన సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తో పాటు గ్రామస్తులు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు: ఈరోజు ఉదయం పట్టణంలోని గంగమ్మతల్లి భవన్ నందు రాఘవరాజుపురం కు చెందిన కొప్పల చెన్నయ్య రత్నమ్మ కుమార్తె కొప్పల లక్ష్మీ తేజ & సుదర్శన్‌ల వివాహ నిశ్చితార్థానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి %డ% నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్ వి రమణ, పోలి పాపిరెడ్డి, మాజీ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకట్ రెడ్డి,ఎక్స్ జెడ్పిటిసి రత్నమ్మ, కొప్పల శంకరయ్య, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 118 జయంతి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:**భగత్ సింగ్ స్ఫూర్తితో మత్తు పదార్థాలపై ఉద్యమిస్తాం అని ఏఐవైఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షుడు తెలిపారు. నియోజకవర్గంలోని రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీస్ నందు అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ విప్లవ వీరుడు, బ్రిటిష్ వారి గుండెల్లో దడ పుట్టించిన యోధుడు, స్వతంత్ర సమరయోధుడు, నేటి యువతకు మార్గదర్శి స్ఫూర్తిదాయకుడు సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగోల మణి ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గంగాధర్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఏఐటూయుసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మురళి ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి శెట్టిపల్లి పెంచలయ్య జ ఏఐవైఎఫ్ నాయకులు, బాలసుబ్రమణ్యం కె గణేష్ నాని అశోక్ స్వతంత్ర యువజన ఉద్యమ ధృవ భగత్ సింగ్ స్ఫూర్తితో నవయువ భారత నిర్మాణములో యువత పాత్ర ఎంతో కీలకమైనది. అటువంటి యువత నేడు మాదక ద్రవ్యాలకు బానిసలై యువ శక్తి నిర్వీర్యం అవ్వడం దేశ ప్రగతికి విఘాతం కలుగుతుందని ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ దార్ల రాజశేఖర్ అన్నారు. దేశ వ్యాపితము గా మాదక ద్రవ్యాల కు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ తరుణంలోనే భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకొని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సెప్టెంబరు 28 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన చైతన్య వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి : ఇద్దరికి గాయాలు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్టలోని ఇరుకురాళ్ల బోటు వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజంపేట నుండి స్కూటీ మీద కడప మరాఠీ వీధికి చెందిన. సాయి కిరణ్.సుగుణ. ఆదెమ్మ లు రాజంపేట నుండి కడపకు బయలుదేరారు. ఈ క్రమంలో ఇరుకురాళ్ల బోటు వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం స్కూటీ నీ ఢీకొనడంతో ఆదెమ్మ అక్కడికక్కడే మృతి చెందగా సాయి కిరణ్. సుగుణలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన ఆనాల సునీల్ కుమార్






**చిట్వేలి,మేజర్ న్యూస్:** జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి ఒలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని నూతనంగా జనసేన పార్టీలో రాష్ట్ర నాయకుల సమక్షంలో చేరిన ఆనాల సునీల్ కుమార్, మాదినేని కనకరాజ, కు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, సూచించారు. ఆదివారం, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మనీ, ఆధ్వర్యంలో పార్టీలో చేరిన విషయం తెలిసిందే మర్యాదపూర్వకంగా రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ ,ను కలవడం జరిగింది. జనసేన పార్టీ ప్రజలకి తీసుకువెళ్లే విధి విధానాన్ని నాయకులకు సూచించినట్లు వారు తెలిపారు. **జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తా : ఆనాల సునీల్ కుమార్** జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు పెద్దలు సూచించిన దారిన వెళతానని అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడంలో ఎంతో ఆనందం ఉందని అదే ఆనందం అందరికీ పంచుతూ పార్టీని కూడా అదే దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు ప్రయత్నం శక్తి వంచన వరకు చేస్తానని ఆయన తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఆయనతో కలిసి పని చేస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ నాయకులతో వారి సూచనలతో ముందుకు వెళతానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నాతోపాటు పార్టీలో చేరిన వారు రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్నవారు ఉన్నారని ఆ అనుభవాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. జన సైనికుల సహకారం తీసుకుంటూ వీర మహిళల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. అందరూ కలిసి కలిసికట్టుగా పనిచేస్తే రాబోవు రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయవచ్చు అని ఆయన తెలిపారు. కలిసిన వారిలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్ ఘటనలో కళాశాల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోంది



**కేవి పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ హాస్టల్లో చోటుచేసుకున్న ఘటనపై ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి, తమ భవిష్యత్తు నిర్మించుకోవడానికి ఆశ్రయించే హాస్టల్స్‌లో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమని ఆయన అన్నారు.ఈ ఘటనలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడిందని మద్దెల.అమృత్ తేజ మండిపడ్డారు. విద్యార్థుల భద్రత, సౌకర్యాలపై సరైన శ్రద్ధ చూపకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడేలా కళాశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యాశాఖ, పోలీస్ శాఖ మరియు సంబంధిత అధికారులు తక్షణమే దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ లో భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్లే విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుకునే వాతావరణం సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల హాస్టళ్ళు కఠిన పర్యవేక్షణ ఉండాలని అమృత్ తేజ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రతను కాపాడటం ప్రతి విద్యాసంస్థ యొక్క ప్రధాన కర్తవ్యమని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను విశ్వాసంతో హాస్టల్కు పంపుతున్నారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కళాశాల యాజమాన్యాల బాధ్యత అని స్పష్టం చేశారు. లాభాపేక్షతో నడుస్తున్న విద్యాసంస్థలు విద్యార్థుల భద్రత, మౌలిక సదుపాయాలపై కనీస శ్రద్ధ చూపకపోవడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. విద్యార్థులకు తమ బంగారు భవిష్యత్తు కోసం చదువుపైనే దృష్టి పెట్టండి. చదువుకు సంబంధం లేని విషయాలలో, అనవసర సంఘటనల్లో మీ సమయాన్ని, ప్రతిభను వృథా చేసుకోవద్దు. మీ కుటుంబాల ఆశలు, సమాజం ఆకాంక్షలు మీ చదువుతోనే నెరవేరతాయి" అని మద్దెల. అమృత్ తేజ పిలుపునిచ్చారు.అదేవిధంగా విద్యార్థుల హక్కులు, భద్రత కోసం ఎన్.ఎస్.యూ.ఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైతే ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని మద్దెల. అమృత్ తేజ హెచ్చరించారు.

# పండుగ అంటే ప్రతి ఇంట్లో సంతోషం వెలగాలి

**-జాగ్రత్తలు పాటిస్తేనే మన ఇల్లు సంతోషంగా ఉంటుంది**

**-దొంగల పట్ల నిర్లక్ష్యం వద్దు భద్రతే ముద్దు**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** దసరా పండుగ అంటే ప్రతి ఇంట్లోనూ సంతోషం వెలగాలి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ బంధువుల కలయికతో సందడి మొదలయ్యే పండుగ వాతావరణమే ఇంటికి కళ అలా జరుపుకోవాలని నిర్లక్ష్యం చేస్తే మన ఇల్లును కొర్ల కొట్టి బాధను మిగిలించేవారు ఉన్నారని అటువంటి వారిపై ప్రత్యేక దృష్టి అవసరమని. రైల్వే కోడూర్ రూలర్ సీఐ వెంకటేశ్వర్లు, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషంగా ఉండవలసిన పండగకు దొంగలకు అవకాశాలు సమయం అవుతుందని ప్రజలకు పలు సూచనలు అందజేశారు. బంధువులతో గడిపే మధురమైన సమయం ఇంటి వెలుగులు ఉత్సవ వాతావరణం మన అందరికీ అందాన్ని ఇస్తుంది కానీ ఇదే సమయంలో మనం నిర్లక్ష్యం చేస్తే దొంగలు ఆ ఆనందాన్ని చెదరగొట్టి ప్రమాదం ఉందని ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బంధువులు ఇళ్ళకు ఎక్కడికన్నా పోయేటప్పుడు ఖాళీ ఇండ్లు దొంగలకు టార్గెట్ అవుతాయని గుర్తు చేశారు. తలుపులకు సరిగా తాళం వేయకపోవడం బయట తాళం వేసి వెళ్లకపోవడం విలువైన వస్తువులు ఇంట్లో వదిలేయడం. ఇవన్నీ దొంగలకు ఆహ్వానం పలికినట్టు ఉంటుందన్నారు. భద్రత కావాలంటే ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు ఇంట్లో సీసీ కెమెరాలు ఇంటి బయట అలారం సిస్టం సెన్సార్ లైట్లు అమరిస్తే ఇవి దొంగలను భయపెడతాయని ఏదైనా జరిగినప్పుడు పోలీసులు విచారణ చేయడానికి సహాయపడతాయని ఆయన తెలియజేశారు. అలాగే ఇంటి దొంగలపై కూడా నిర్లక్ష్యం వద్దని కూడా గుర్తు చేశారు. విలువైన బంగారం వంటి వస్తువులు బ్యాంక్ లాకర్లు ఉంచాలి. నగలు నగదు ముఖ్యమైన పత్రాలు ఇంట్లో ఉంటే దొంగలకు లాభం మీకే నష్టమని వివరించారు. అలాగే మీ మీ ఊర్లలో వాడల్లో పరిచయం లేని వ్యక్తులు తిరుగుతుంటే జాగ్రత్తగా వారిని గమనించండి వాడి నడవడిక పై అనుమానం వస్తే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ఒక ఇంట్లో జరిగే చోరీ ఆ కుటుంబానికే కాదు ఆ ఊరిలో చుట్టుపక్కల వారికి కూడా భయాందోళన కలిగిస్తుందని గుర్తు చేశారు. బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ జాగ్రత్తలే మీ ఇంటికి రక్షణ కవచం గా నిలుస్తుంది అన్నారు. ఇవన్నీ ఎందుకు తెలియజేస్తున్నామంటే పండుగ అనేది ఆనందం పంచుకునే సమయం అది దొంగతనాలతో చెడిపోకూడదు నీ జాగ్రత్తలే మీ ఇంటికి రక్ష కవచం గా నిలుస్తుంది అన్నారు. విజయదశమి ప్రతి ఇంటిలో విజయాలు తీసుకుని రావాలని ఆనందాలు విరజల్లాలని ఆయన ప్రజలను కోరారు.

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కమనీయ కళ్యాణం



### కళ్యాణంలో విందు భోజనం ఏర్పాటు

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, కమనీయ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం, ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయుడు అన్ని కైంకర్యాలను వేద పండితులతో కలిసి నిర్వహించారు. సాయంత్రం, భద్రకాళి వీరభద్ర సమీతుడై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు కమనీయ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకుముందు గణపతి హెూమం పలు రకాల హెూమాలు నిర్వహిoచారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు కళ్యాణం కనువిందు భోజనం ఏర్పాటు చేశారు. ఒకవైపు వర్షం కురుస్తున్న భక్తులు కదలకుండా స్వామి అమ్మవార్ల కళ్యాణం తిలకించారు. వేద పండితులు శాస్త్రీయ బద్ధంగా కళ్యాణం జరిపించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



# శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా సువాసిని బాలాపూజ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక బాలాలయంలో శరన్నవ మహా రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వాకచర్ల అనురాధ ఆధ్వర్యంలో సువాసిని పూజ, బాల పూజఎంతోఘనంగానిర్వహించడంజరిగినది కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యుల చే ఈ కార్యక్రమం నిర్వహిం చబడినది . కార్యక్రమంలోఆర్యవైశ్య మహిళలు అందరూ పాల్గొనడం జరిగినది.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998/99 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలోను, ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో స్థిరపడిన వారు ఆదివారం పాఠశాల ఆవరణంలో ఒకే చోట కలుసుకుని,పాత జ్ఞాపకాలను నెమరువేసు కున్నారు.ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తామని వారు తెలిపారు.దాదాపు26 ఏళ్ళ తరువాత ఈ ఆత్మీయ సమ్మేళనం వారంతా ఏర్పాటు చేసుకున్నారు.అదే చదువులమ్మ ఒడిలో నేడు గుర్తు కొస్తున్నాయి...అంటూ ఆనంద భాష్పాలతో వారి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. క్లాస్ మేట్స్, బెంచ్‌మేట్స్‌తో ఆత్మీయ ఆలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.ఆనాటి పూర్వ ఉపాధ్యాయులు రెడ్డెమ్మ, ప్రస్తుత ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు.తమ పట్ల చూపిన అభిమానానికి ఆ పూర్వ విద్యార్థులు నమస్కార వదనంతో సంస్కారం మేళవించి ఘనంగా సత్కరించి గౌరవించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా వారిని గౌరవించడం మనబాధ్యతగా భావించి సత్కరించామన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొనిసరదాగా గడిపారు.వివిధ రంగాలలో తమ స్నేహితులు మంచి హెూదాలో ఉండడం కొందరు స్వయం ఉపాధిలో మరికొందరు ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాల్లో ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించారు.గ్రూప్ ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కే.హెచ్. బాబాజాన్,పోతుల హరినాథ్, శివశంకర్ రెడ్డి, అలీఖాన్,రమేష్,గౌస్ బాషా,ఖాదర్,శంకర్,రెడ్డి శేఖర్ రెడ్డి,బాలాజీ,మధుకర్ రెడ్డి,శ్రీనివాసులు, నాగభూషణం,భారతి, మున్నా,నసీబ్ జాన్, రెడ్డి రాణి, అమరావతి,మస్తాన్,ఉత్తన్న,చంద్ర శేఖర్,సుబ్రహ్మణ్యం,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్రప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### – కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి చింతామోహన్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కితీసుకోవాలని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు.ఆగస్టు 3న కుప్పం నుంచి మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఆదివారం మదనపల్లికి చేరుకుంది.నిమ్మనపల్లె క్రాస్ వద్ద మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.అనంతర అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన చింతామోహన్ మాట్లాడుతూచంద్రబాబు నాయుడు తొందర బాబు నాయుడుగా తయారయ్యాడని ఎద్దేవా చేశారు.మాలమాదిగలను విభజించడం, పల్లెల్లో చిచ్చు పెట్టడం,సామాజిక న్యాయం అవుతుందని ప్రశ్నించారు.కూటమి ఎస్సీలందరూ ఐక్యంగా ఉన్నప్పుడే రాజ్యాధికారం దక్కుతుందన్నారు.సుప్రీం కోర్టు ఓ డైరెక్షన్ ఇస్తే దాన్ని అడ్డు పెట్టుకుని దళితులను విభజించడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు.ఎస్సీ వర్గీకరణ ఒక్క పార్లమెంటుకు మాత్రమే ఉందని,ఏపీ ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చెల్లదన్నారు.తమిళనాడులో ముఖ్యమంత్రి




స్టాలిన్,కేరళలో బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరగలేదన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోకుంటే, చంద్రబాబు పాలనకు ఇదే చివరి రోజులని హెచ్చరించారు.ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్లు మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలన్నారు.క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేసి,దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళిత సంఘాలు నాయకులు,విద్యార్థి,యువజన సంఘం,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహాచండీ దేవిఅలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న సత్యమ్మ తల్లి

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం గండబోయినపల్లి దసరా శరన్నవ రాత్రులో భాగంగా ఆదివారంమహాచండిదేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం. ఉభయ దారులుగాఆలయ కమిటీ సభ్యులు అమరనాథరెడ్డి యర్రావాండ్లపల్లి గ్రామ ప్రజలు ఉదయం అమ్మవారికిసారేచీర నైవేద్యం సాంప్రదాయ దుస్తులు ధరించి సమర్పించారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణఅనంతరం భక్తులకుదర్శనభాగ్యం కల్పించితీర్థ ప్రసాద వితరణ కావించారు. ఆలయకమిటీఅధ్యక్షులు పులి సత్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉబయదారులకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయానికిఆహ్వానించారు.సత్యమ్మ తల్లికియర్రావాండ్లపల్లి పుట్టినిల్లు కావడం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఊరేగింపుతో తమ గ్రామానికి తీసుకెళ్లి గ్రామంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని రాత్రి జాగరణ చేపించి రంగం సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారిని మేలుకొల్పి ప్రసన్నం చేసుకొని ఉదయమే ఆలయాన్నికి తీసుకొచ్చారు. అమ్మవారి ప్రత్యేక రథా నికి



పూలుఅలంకరణ కొరకు15000 హెచ్చించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ పురుషోత్తమ రెడ్డి. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ సభ్యులు.

# శ్రీ దాసాలమ్మ ఆలయమును దర్శించుకున్న జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయ కర్త



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం తొగురుపేట గ్రామం లో వెలసిన శ్రీశ్రీశ్రీ దాసాలమ్మ ఆలయంలో దసరా నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తూ, యజ్ఞ యాగాదులు చేస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి క్రిష్ణను ఆహ్వానించడం జరిగింది. ఆయనకు పూజారులు మంగళ హారతులతో ఆహ్వానం పలికి, శాలువాతో సత్కరించారు. మునకకుగురిఅయినాఈ గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.పసుపులేటి గంగ్యు, చిన్నకొండు విజయ్ కుమార్, గురువు గారివాసు,జైకృష్ణ, తాడిగొట్ల వాసు కూటమి, జనసేననాయకులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీపూజ అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న బత్యాల

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఆదివారం ఉదయం శ్రీ గౌరీపూజ అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ కమిటీ సభ్యులు బత్యాల చంగల్ రాయలును అమ్మవారిని దర్శించుకునిన అనంతరం శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ ఉత్సవానికి నియోజకవర్గ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా తరలివచ్చారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బోనమల




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ముఖ్యపాత్ర పోషిస్తాయని టిడిపి రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న 104,108 క్రికెట్ టోర్నీకి ముఖ్యఅతిథిగా రాయచోటి పట్టణ టిడిపి అధ్యక్షులు బోనముల ఖాదరవల్లి హాజరయ్యారు. వీరిని అంబులెన్స్ సర్వీసు కు సంబంధించిన వారు ఘనంగా సత్కరించారు. అనంతరం క్రికెట్ టోర్న మెంట్‌ని టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో, నారా లోకేష్ ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు పట్టణాలే కాకుండా మారు

- క్రీడలు ప్రతి ఒక్కరి మానసిక , శారీరక ఉల్లాసానికి ప్రథమ ప్రాత్ర పోషిస్తాయి
- గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి



మూల గ్రామాల్లోని ప్రతి ఒక్క పేద బడుగు బలహీన మైనార్టీ వారి యొక్క ఆరోగ్యం కూడా ముఖ్యమైనదే అంటూ వైద్యులను వారి ప్రాంతానికే పంపించి వారి యొక్క సమస్యలను గుర్తించడమే కాకుండా వారికి ఉచిత మందులను కూడా పంపిణీ చేస్తున్న ప్రతి ఒక్కరి ఆరోగ్యము మానసిక ఉల్లాసమే దృష్టిలో ఉంచుకొని ఇటువంటి క్రీడలను ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఇటువంటి వారిలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించడానికి ముందుకొచ్చిన భవ్య సంస్థ వారికి బోనమల ఖాదరవల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు బొనమల ఖాదరవల్లి తో పాటు కడప డీఎం శేష సేన రెడ్డి, అన్నమయ్య జిల్లా డీఎం వేణు గోపాల్ ఓయి లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి రీజినల్ మేనేజర్ ఇక్బాల్ హుస్సేన్ ప్రొచ్చాహం అందించారు.

## మైసమ్మ అమ్మవారి నూతన నెమలి గొడుగు

ఊరేగింపులో పాల్గొన్న వడ్డెర ప్రముఖులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** సంబేపల్లి మండలం గోరావాండ్ల పల్లెలో మైసమ్మ అమ్మవారికి నూత న నెమలి గొడుగును భక్తాదులు సమర్పించారు. హైందవ సాంప్రదా య పద్ధతిలో గొడుగును బావికి కలిశంతో, మంగళ వాయిద్యాలతో తీసు కునిపోయి పూజించిన అనం తరం గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమంలో ఎ.పి వడ్డెర విద్యావంతుల వేదిక గౌరవ సలహాదారులు ఎ.జి.యం డి.రమణయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ న్యాయవాది టి.ఈశ్వర్, రాయ చోటి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.నాగముని వేదిక రాష్ట్ర నాయకుడు జీవానందం వడ్డెరసంఘం రాష్ట్ర నాయకుడు వీరభాస్కర్ రెడ్డయ్య రామకృష్ణ వెంకటరమణ, శివ,రవి పాల్గొన్నా రు.గ్రామస్తులు సమిష్టిగా నిర్మించు కున్న కోదండ రామాలయాన్ని సంద ర్శించిన వేదిక నాయకులను ఆలయ మర్యాదలతో మంగళ వాయి ద్యాలతో ఆలయ మర్యా దలతో ఆలయ కమిటీ సభ్యులు బత్తులగంగాధర్ వెంకట రమ ణ,రమణయ్య,ప్రసాద్,రమణ మరియు కమిటీ సభ్యులుసాదరంగా ఆహ్వానించి రాములవారి దర్శనం కల్పించి సత్కరించారు.

## శ్రీశైలం బోర్డు చైర్మన్‌ను సన్మానించిన నాయకులు



**నందలూరు మేజర్‌న్యూస్:** శ్రీశైలం భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం బోర్డు చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ఆత్మీయులు, సోదర సమానులు పోతుగుంట రమేష్ నాయుడుని ఆదివారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, టిడిపి నాయకులు ఉప్పుశెట్టి రెడ్డయ్య. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి నాథ్ పాల్గొన్నారు.

## విస్తృత వాహనాలు తనిఖీ



**సిద్ధవటం మేజర్‌న్యూస్** : కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ సమీపాన ఆదివారం ఒంటమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టి వాహనదారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలుసూచనలుఅందించారుఈ సందర్భంగా ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అతివేగం ప్రమాదకరమని హైవే రోడ్డుపై వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని 15 మంది ద్విచక్ర వాహనదారుల పత్రాలు లేనందుల ఒక్కో ద్విచక్ర వాహనానికి185రూచొప్పునఫైన్ విధించామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైంది

– ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తి జీవీ ప్రసాద్



**మదనపల్లె,మేజర్ న్యూస్** : వైఎస్సార్టీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జీవీ ప్రసాద్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తీసుకొచ్చారని ద్రావిడ యూనివర్శిటీ పాలకమండలి మాజీ సభ్యులు క్రిష్ణారెడ్డి అన్నారు.స్థానిక ఎస్బీఐ కాలనీలో ఎన్ఎల్ఎఫ్ పాఠశాలలో వైఎస్సార్సీపీ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత జీవీ ప్రసాద్, అఖిల బ్రాహ్మణ సంఘ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మునిగోటి శ్రీనివాసశర్మలకు వైఎస్సార్టీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రసాద్ ఉద్యోగరీత్యా పని చేసిన పాఠశాలల్లో పలు సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు.మునిగోటి శ్రీనివాస శర్మ ఉపాధ్యాయుడుగానే కాకుండా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అనంతరం వైఎస్సారీఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జీఆర్టీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు,రిటైర్డ్ ఎంఈఓ సుధారాణి,వైఎస్సార్డీఎఫ్ మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,తట్టివారిపల్లె సర్పంచు సిద్ధల దీపా,వైసిపీ నాయకులు సిద్ధల వేమారెడ్డి,ఎన్ఎల్ఎఫ్ పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మిట్స్ యూనివర్శిటీ అధ్యాపకుడికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

**కురబలకోట,మేజర్ న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) యూనివర్సిటీ నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసరుగా మరియు అసోసియేట్ డీన్ ఆర్‌అండ్‌డిగాపనిచేస్తున్న డాక్టర్ శివయ్యకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరానికిగాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ ప్రపంచంలోని టాప్ 2 శాతం సైంటిస్టుల జాబితాలో ప్రొఫెసర్ శివయ్యకు గుర్తింపు లభించిందన్నారు. పరిశోధన రంగంలో చేసిన కృషికిగాను ఈ ఘనత సాధించినట్లు ఆయన అన్నారు.ప్రొఫెసర్ శివయ్యను యూనివర్సిటీఫౌండర్‌ఛాన్సులర్‌డాక్టర్ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సులర్ ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,అడ్వైజర్ ఆర్‌అండ్‌డి డాక్టర్ తులసీరామ్‌నాయుడుఅధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# వైసీపీ కార్యకర్తల శ్రేయస్సుకే డిజిటల్ బుక్ యాప్

- వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్
- మదనపల్లె వైకాపా కార్యాలయంలో పోస్టర్ల ఆవిష్కరణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు రక్ష,కష్టపడే కార్యకర్తకు గుర్తింపు డిజిటల్ బుక్ అని జగన్మోహన్ రెడ్డి 2.0 అమలుకు ఇదే నాంది అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. వైసిపి పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికి అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి డిజిటల్ బుక్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా, ప్రభుత్వం కార్యకర్తలపై బనాయిస్తున్న అక్రమ కేసులు, దౌర్జన్యాలు, అన్యాయా లకు రక్షగా డిజిటల్ బుక్ వుంటుందని తెలియజేశారు.వైసిపి అధిష్టానం ప్రతి విషయాన్ని డిజిటల్ బుక్ తెలియజేయాలని,పార్టీకోసం కష్టపడే కార్య కర్తకు జగనన్న అండగా ఉంటారని తెలియజేశారు. వైసిపి కార్యకర్తల మనోభావాలకు పెద్దపీట వేస్తూ డిజిటల్ బుక్ లో ప్రతికార్యకర్త తమ మనోభావాలను నమోదు చేసుకోవడం జగన్మోహన్ రెడ్డి 2.0 ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.రెడ్ బుక్ నందు కేవలం లోకేష్ మాత్రమే నమోదు చేసే అవకాశం వుంటే డిజిటల్ బుక్ నందు ప్రతి వైసిపి కార్యకర్త తమ మనోభావాలను,ఇబ్బందులు నమోదు చేసే అవకాశం వుందిని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, ఏపీ ఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, అన్నమయ్య జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్,అనంత మునిశేఖర్,కొత్తపల్లి మహేష్, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్,ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు,మాజీ సైనికులు చిప్పిలి మల్లికార్జన



రెడ్డి,చరణ్, చిన్న,రమేష్, ఇర్ఫాన్,రఫి, అమ్మజాన్, షమా,నాగమణి,వినుతా భాయి,శారద రెడ్డి, శ్యామల ,గ్రానైట్ మహేష్,యూనిస్,నూర్ మోదిన్, అబ్దుల్, ఎం.నవాజ్, యాసిన్,షానవాజ్,గుదిటి చరణ్,రోలింగ్‌మల్లిక,శ్యామల,టౌన్ మహిళ ప్రెసిడెంట్ అపర్ణ,తాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు పాత బజారు నందు వెలసి ఉన్న గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి%�aa% నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ బూత్ కమిటీ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మండల నాగేంద్ర, కొప్పల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెల సమీక్ష సమావేశం



**పీలేరు మేజర్‌న్యూస్** : ఆదివారం ఉదయం 10 గంటలకు చైర్మన్ వి రామ చంద్ర అధ్యక్షతన స్థానిక ఎస్వి డీలక్స్ సమీపంలోమానవత కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కార్యదర్శి బివి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గత నెలలో నిర్వహించిన సేవా కార్యక్ర మాలు, ఆత్మీయ సహకారము గురించి వివరించడం జరిగింది .ఈ నెలలో మానవత సంస్థకి కీ:శే: ఎం పుల్లారెడ్డి కుమారుడు ఎం శ్రీకాంత్ రెడ్డి యు యస్ ఎ తండ్రి జ్ఞాపకార్థం సంస్థకు ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా అంద జేయడం జరిగింది. అందుకుగాను? 75000 /- ఖర్చు పెట్టడం జరిగింది . బాక్స్ స్టిక్కరింగ్ తరువాత ప్రారంభం కానుంది.గత నెలలో చేపట్టిన సేవా కార్యక్రమాలు ముఖ్యంగా ఆత్మీయ సహకారము కూర్చునే బల్లలు వితరణ( సంస్థచే ) సభ్యత్వ నమోదు కార్యక్రమాల్ని చేపటం జరిగింది. ఈనెలాఖరికి 250 కి సభ్యత్వంలో నమోదు చేస్తామని కూడా సభ్యులు తెలియజేశారు .వారికి ధన్యవాదాలు చేయడం జరిగింది రాబోయే నెలలో ఇంకా కొన్ని బెంచీలు అవసరమైనచోట గుర్తించడం జరిగింది. దాతలు నిధులు సేకరించి బెంచీలు పంపిణీ చేస్తామని కమిటీ నిర్ణయించింది అందుకోసం దాతల్ని కోరడం జరిగింది ఈ సందర్భంలో ఈ సమావేశానికి హాజరైన చైర్మన్ డా వి రామచంద్ర,కో చైర్మన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్**: పట్టణంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవ కమిటీఆధ్వర్యంలోఆదివారంచిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మదనపల్లిసి.ఎం.విచిన్నపిల్లలుజనరల్ హాస్పిటల్ వారి సహకారంతో వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ చౌడిశెట్టి,డాక్టర్ బృందా నేతృత్వంలో బి.కొత్తకోటజ్యోతిబస్టాండ్ నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు ప్రజలకు వైద్య చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకుచిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలనే లక్ష్యంతో ఉచిత వైద్యశిబిరాలుఏర్పాటు చేస్తున్నామని, రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్ర మాలుచేసిప్రజలకుమెరుగైనసేవలుఅందిస్తామని తెలిపారు. ప్రజలు పరిసరాల నుపరిశుభ్రంగాఉంచుకొని,ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

# మేడా ఆధ్వర్యంలో టంగుటూరు – ఓబిలి రహదారికి మరమ్మతులు



పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం టంగుటూరు ఓబిలి మధ్య ఉన్న రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా పింఛ డ్యాం నిండి గేట్లు తెరవడంతో చెయ్యేరు నది ఉప్పొంగి వరద నీటిలో టంగుటూరు ఓబిలి రహదారి కొట్టుకపోయినది. ఈ విషయంతెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్ రెడ్డి మరియు నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య స్పందించి వారి ఆధ్వర్యంలో రోడ్డు పునర్ధన పనులు చేయించడం జరిగినది. నందలూరు మండల ప్రజలకు మరియు పెనుగలూరు మండల ప్రజలకు అనుసంధానంగా ఉండే ఈ రోడ్డును మరమ్మత్తులు చేయడంతో స్థానిక ప్రజలు మేడా విజయ శేఖర్ రెడ్డి ను భువన బోయిన లక్ష్మీ నరసయ్యను తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరుఎంపీటీసీభువనబోయిన పెంచలయ్య, చుక్క వెంకటేశ్వరయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, మాజీ ఎంపీటీసీ అక్బర్ ఖాన్,మాజీ నీటి సంఘం అధ్యక్షుడుఅల్లా బకాష్, టిడిపి నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య,టిడిపి మహిళా నాయకురాలుషేక్ షర్మిల,తోకలవెంకటరమణ,అరవింద్‌బాబు, ఈశ్వ రయ్య,కడపశ్రీనివాసులు,కడపచంద్ర,టం గుటూ రునాసిర్,టంగుటూరుచింతకాయలపల్లిమదన్ మో హనపురంగ్రామప్రజలుపెద్దఎత్తున పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

# ప్రతిమనిషి చదవాల్సిన రచన జొన్నవిత్తుల సాక్షాత్కారం

- బి.టి.కళాశాల అధ్యాపకులు కవితశ్రీ వెల్లడి
- జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తికి ఘనసత్కారం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రముఖ కథకుడు నవలా రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి తాజా రచన సాక్షాత్కారం పరిచయ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షుడు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ కథకుడు టీఎస్ఏ కృష్ణమూర్తి ఆహ్వానం పలికారు. కళాశాలకు చెందిన అధ్యాపకుడు కవితశ్రీ (డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు) పుస్తక సమీక్ష చేశారు. ఆయన మాట్లాడుతూ జొన్నవిత్తుల వారి సాక్షాత్కారం నవల నేటి టెలివిజన్ కార్యక్రమాల వల్ల సమాజంలో సంభవిస్తున్న అనర్థాలపై కాగడా పట్టిందన్నారు. ఈ నవలని ప్రతి మనిషి చదివి చైతన్యం పొందాలని పిలుపునిచ్చారు. అలా జరిగిననాడు టెలివిజ్ ప్రసారాల్లో తమకు మేలు చేసేది ఏదో,కీడు చేసేది ఏదో గ్రహించుకుని మంచి వాటిని ఆదరించి,చెడువాటిని తోసి పుచ్చుతారని,అప్పుడు టెలివిజన్ ఛానెళ్లవాళ్ళు మారి మంచి కార్యక్రమాలు రూపొందించి ప్రసారం చేస్తారని పేర్కొన్నారు. రచయితజొన్నవిత్తులశ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ సమాజాన్ని శాస్త్రీయత



వైపు,మానవత్వం వైపు నడిపించడం కోసమే తాను ఈ రచన చేశానని తెలియజేశారు. అనంతరం కవికోకిల పద్మశ్రీ గుర్రం జాషువా జయంతి సభ జరిగింది. ఈ సభలో రిటైర్డ్ ఎంఈఓ పోతబోలు రెడ్డెప్ప,పీలేరు సంజయ్ గాంధీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కరణం శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ జ్ఞానీ చంద్రశేఖర్,ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు కవి జింకల మోహన వల్లి,సహజకవి వాసా కృష్ణమూర్తి, ఎన్.శ్రీనివాసులు నాయుడు,ఉపాధ్యాయుడు వెంకటేశ్వర పాల్గొన్నారు.

# భగత్ సింగ్ , జాషువా జయంతి సందర్భంగా నివాళులు




**నందలూరు మేజర్‌న్యూస్:** నాగిరెడ్డిపల్లి పంచాయతీ నందలి బచ్చు భవన్ నందు దేశం గర్వించదగ్గ ఇరువురు మహనీయుల( లిభగత్ సింగ్ మరియు గుర్రం జాషువా)లి జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కరరావు గారి అధ్యక్షతన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ మన్నెం రామమోహన్ మాట్లాడుతూగుర్రం జాషువా పల్నాడు ప్రాంతంలో జన్మించారని వారు తన కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై జలుపిస్తూ సుప్రసిద్ధ నవలలు గబ్బిలం మరియు పిరదోసి లాంటి మంచి ప్రాముఖ్యత పొందిన నవలల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచే ప్రయత్నం చేశారని అటువంటి మహనీయుని జయంతి సందర్భంగా నివాళు లర్పించడం జరిగిందని తెలి పారు తదుపరి భారత స్వతంత్ర ఉద్యమ పోరాటంలో వేలాది మంది యువకులు స్ఫూర్తిని నింపుతూ బ్రిటిష్ వారి పై పోరాటం సలిపి చరిత్ర పుటలకు ఎక్కిన సర్దార్ భగత్ సింగ్ గారు పంజాబ్లో జన్మించారు ఇప్పుడు ఆయన జన్మస్థలం దేశ విభజన కారణంగా పాకిస్థాన్లో ఉన్నదని, తన 13వ ఏటనే భారత స్వాతంత్ర ఉద్యమ పోకడలు అలవర్చుకొని యువకులందరినీ ఏకం చేసి ఉద్యమంచేస్తున్న సమయంలో లాలా లజపతిరాయ్ గారిని బ్రిటిష్ వారు కొట్టి చంపడంతో ఆవేశానికి లోనై బ్రిటిష్ పోలీస్ అధికారిని చంపారన్న ఆరోపణ మీద మరియు ఢిల్లీ శాసనసభ మీద బాంబు వేశారన్న ఆ కారణాలతో నిండా పాతికేళ్లు కూడా నిండని ఆ నవ యువకుడిని ఉరితీసి చంపడం జరిగింది, అటువంటి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ జయంతి సందర్భంగా కూడా మనందరం నివాళులర్పిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతూ క్లబ్ సభ్యులందరూ ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు, లయన్ మన్నెం రామమోహన్, కుర్రా మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, మంటి మారయ్య, గండికోట కృష్ణ కుమార్, ఆంజనేయులు, తీగల కుంట వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ సీఎం జగనన్నపై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

– మదనపల్లి వైఎస్సార్సీపీ నాయకుల హెచ్చరిక

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ సీఎం జగనన్నపై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మదనపల్లి వైఎస్సార్సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మదనపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె మహేష్ బాబు,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,యువనాయకులు చరణ్ మాట్లాడుతూ ఏపీ అసెంబ్లీ సమావేశాలలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సైకో గాడు,వాడు వీడు అంటూ ఏకవచనంతో సంబోధించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమ న్నారు. వాస్తవానికి నందమూరి బాలకృష్ణ చరిత్ర అందరికీ తెలుసునన్నారు. ఆడది కనబడితే ముద్దయినా పెట్టాలి లేదంటే రేపైనా చేయాలని స్టేజీలపైన వాగి మహిళాలోకం చేత ఛీవాట్లు పెట్టించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు మాజీ సీఎం జగన్ 2019 నుండి 2024 వరకు ఏపీ ప్రజలకు సుపరిపాలన అందించారని,కరోనా కష్టకాలంలో నవరత్నాలు సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచారని,తద్వారా దేశ రాజకీయాలలో




తనదైన గుర్తింపు తెచ్చుకున్నా రన్నారు. విలువలు, విశ్వసనీయతకు జగన్ నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మరోసారి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేస్తే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# ముంబయిలో సీనియర్ సిటిజన్స్ జాతీయ సదుస్సు

- సెంట్రల్ కౌన్సిల్ మెంబరుగా ఎన్.మునిగోపాల కృష్ణ
- వయోవృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకై విజ్ఞప్తి






**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సీనియర్ సిటిజన్స్ జాతీయ సదుస్సు ముంబై ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ జాతీయ సదస్సు జాతీయు అధ్యక్షులు ఉన్ని అధ్యక్షన నిర్వహించ బడింది.జాతీయ సంపదైన వయోవృద్ధుల సమస్య పరిష్కారం కోసం భారతదేశంలోని అన్నిరాష్ట్రాల నుండి సీనియర్ సిటిజన్స్ హజరయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుండి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు,జాతీయ జాయింట్ సెక్రటరీ వీరారావు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్య క్షులుడాక్టర్ఎన్.మునిగోపాల కృష్ణ,రాష్ట్ర కోశాధి కారి ఉమా మహేశ్వరరావు,ఉపాధ్యక్షులు సాగర్, హరిహరరావులు హాజరయ్యారు. నూతనంగా జాతీయ అధ్యక్షుడుగా ఉన్ని ఎన్నికైన,మహరాజ కృష్ణ రెయినా,జాతీయ సెక్రటరీ జనరల్ గా శ్రీహరి, ఫైనాన్స్ సెక్రటరీగా అంకుష్ జంబాలి, ఉపాధ్యక్షులుగారామచంద్రరావు,జాయింట్ సెక్ర టరీగా వీరారావు,జాతీయ ప్రతినిధులుగా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్)గా ఎన్.ముని గోపాల కృష్ణ, ఉమా మహేశ్వర రావు,సాగర్,హరిహరరావు అహ్వానించారు.నూతన జాతీయ అధ్యక్షులు రెయి నా మాట్లాడుతూ జాతీయస్థాయిలో వయో వృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదా కమీషన్ మరియు వయో వృద్ధులకు రైల్వే రాయితీ ప్రకటించాలన్నారు.జాతీయ ప్రతినిధి మునిగోపాల కృష్ణ ముట్లాడుతూ రాష్ట్రస్థాయిలో,జాతీయస్థాయిలో ప్రత్యేక కమీషనను కేరళ రాష్ట్రం తరహాలో ఏర్పా టు చేయాలని,రాష్ట్ర జాతీయ స్థాయితో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయా లని,రైల్వేలో రాయితీ ప్రకటించా లని,వృద్ధులు జాతీయసంపదని 2007 తల్లిదం డ్రుల సంరక్షణ,పోషణ చట్టం అమలు చేయాలని కోరారు. నూతనంగా ఎన్నుకొబడ్డ జాతీయ సీని యర్ సిటిజన్స్ నాయకులపై చట్టాలు సక్రమంగా అమలు చేసేలా చూడాలని కోరారు.ఎన్నికల ను విజయవంతంగా పూర్తిచేసిన ఎలక్షన్ ఆఫీసర్స్ ను ఘనంగా సన్మానించారు.ముని గోపాలకృష్ణ ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ గళాన్ని జాతీయ స్థాయిలో ముంబయి నందు వినిపించారు.

# దాతల సహకారంతో శాంతిరథం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** దాతల సహకారంతో త్వరలో సుండుపల్లి మండలానికి మానవతా సంస్థ ఆధ్వర్యంలో శాంతిరథం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ సంస్థ జిల్లా ఆర్థిక కార్యదర్శి, ఉపాధ్యాయుడు హరికుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మానవత సమావేశాన్నినిర్వహించారు. ఈ సమావేశంలో మానవతా సమస్త ఆధ్వర్యంలో చేసేసేవలను,చేసిన సేవలను తెలియపరిచారు. మానవత భాగస్వా ములుగా అయినసభ్యులు,నూతనకార్యవర్గంతోవచ్చేఏడాది నూతన క్యాలెండర్ ప్రచురి స్తున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో మానవతా సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తి మృతి పార్టీకి తీరని లోటు : దాసరిపల్లి కల్పనా రెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావం నుండి నేటి వరకు పార్టీకి అంకితమైన తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లి కు చెందిన సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి సూచన మేరకు కృష్ణమూర్తి భౌతిక కాయానికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి ఆ కుటుంబాన్ని ఓదార్చి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచినకృష్ణమూర్తిసేవలనుకొనియాడిఓ సీనియర్ నాయ కుడినిపార్టీ కోల్పోవడం విచారకరమని కల్పనా రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.ఆమెవెంటమండలపార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ,మాజీజెడ్పిటిసిరామచంద్ర,రామచంద్రారెడ్డి, సుధా కర్,గ్రామకమిటీఅధ్యక్షుడురామ్మూర్తినాయుడు, పురు షోత్తం, వీరాంజనేయులు, టిడిపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగారపమ్మ తల్లికి పూజలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దినేని కాలువ గ్రామపంచా యతీ బండకాడ ఈడిగ పల్లెలో వెలసిన శ్రీ నాగారపమ్మ తల్లిని ఆదివారం ఉదయాన్నే పూజారులు అమ్మ వారిని పూలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తు లకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పలు వురు భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని బోనాలు, తలనీలాలు సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేద్దాం..

ఎంఎస్పి జాతీయ నాయకులు నరేంద్రబాబు మాదిగ



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయం ఆవరణంలో ఆదివారం మం డల ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, కార్యకర్తల సమావేశం, నూతన కార్యవర్గ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.గ్రామీణ స్థాయి నుండి ఎంఆర్పి ఎస్, ఎంఎస్పి (మహాజన సోషలిస్ట్ పార్టీ ) బలోపితానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఎం ఎస్ పి జాతీయ నాయకులు సొట్టా నరేంద్ర బాబు మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెస్పీ జాతీ యనాయకులునరేంద్రబాబు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన గత 30 సంవత్స రాల సుదీర్ఘ పోరాటం వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు.పార్టీని బలోపితం చేసేందుకు గాను మందకృష్ణ మాదిగ భాగంగా అక్టోబర్ 16వ తేదీ అన్నమయ్య జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలి పారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎం ఎస్ పి ఇన్చార్జి తిరుపాల్ మాదిగలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వల్లనే మాదిగలకు సమాజంలో గుర్తింపు వచ్చిం దన్నారు. ఎం ఎస్ పి పార్టీ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, తదితర నిరుపేద కులాలకు చెందిన ప్రజలు ఏకమై బహుజనులు రాజ్యాధికారం దక్కిం చుకునే దశగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగు తుందన్నారు.అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీని ఎంపిక చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా గంగిరెడ్డిపల్లి మల్లికార్జున, ఉపాధ్యక్షులు తుడుము హరిబాబు, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడిగా విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు రెడ్డప్పలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈసమావేశంలోఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కులు వెంకటప్ప మాదిగ, చౌడప్ప, తెట్టు కుమార్, కృష్ణప్ప, పిటియం మండల అధ్యక్షులు మబ్బు చంద్రశేఖర్, మండల గౌరవ అధ్యక్షులు తుడుము శ్రీరాములు,నాయకులుపెద్దోడు, అంగళ్లు కుమార్, కాల్వపల్లి అంజి, తోపు రమణ, ప్రసాద్ కుమార్, సురేంద్ర, రామచంద్ర, గంగరాజు, రాము,బిందెల శివన్న, కొండయ్య, మహిళా నాయకురాలు గంగమ్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అందరిని కనువిందు చేసిన ఇంద్రధనస్సు..



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువులో ఆదివారం సాయంత్రం ఏడు రంగులు ఇంద్రధనస్సు కనువిందు చేసింది. ఆదివారం సాయంకాలం ఒకవైపు ఎండకాస్తుండగా మరోవైపు చిరుజల్లు వాన కురిసింది ఆ సమ యంలో సుమారు పది నిమిషాల పాటు ఆకాశంలో ఏడు రంగుల రెయిన్బో దర్శనమిచ్చిఅందరినితనవైపుకుఆకర్షించింది. యువత పిల్లలు పెద్దలు ప్రకృతి ప్రేమికులు ఆ మధుర దృశ్యాలను తమ సెల్ ఫోన్లలో బంధించారు. వర్షం పడేసమయంలోఈఏడురంగులఇంద్రధనస్సు అప్పుడప్పుడు దర్శనమిస్తూ కనువిందుచేస్తూఉంటుంది.ములకలచెరువులోని కనుగొన్న సమీపంలో రెండు కొండలమధ్యఈఇంద్రధనస్సుఏర్పడడంతో సూపర్ లను ఎంతో ఆకర్షించింది.

# ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ శ్రేణులు ట్రోల్ చేయడం సబబు కాదు

– వాస్తవాలు మాట్లాడితే ఆ పార్టీ నాయకులకు ఉలుకెందుకు – తల్లికి,చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి మాజీ సీఎం జగన్ – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ శ్రేణులు ట్రోల్ చేయడం సిగ్గుచేటని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పట్లో సినీ నిర్మాతలు,హీరోలను తన ఇంటికి పిలిపించి అవమానిం చారనే విషయాన్ని ప్రస్తావించారన్నారు.దీనిపై ఎమ్మెల్యే బాలకృష్ణ కలుగజేసుకుని మాజీ సీఎం జగన్ సైకో అని సంబోధించాడని,ఈ విషయంపై వైసీపీ శ్రేణులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారన్నారు.తన సొంత తల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేసి,సొంత బాబాయిని హత్య చేసినా స్పందించకపోవడం,ఆస్తిలో చెల్లికి వాటా ఇవ్వకుండా అన్యాయం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనని విమర్శించారు.వాస్తవానికి వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సైకో పోవాలి – సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు.ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలను అనవసరపు రాద్ధాంతం చేస్తూ ఇందులోకి చిరంజీవిని లాగి కుల రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వాస్తవానికి ఏపీలో కులాల అంశం అనేది చాలా సున్నితమైన సమస్య అన్నారు.ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,జనసేన పార్టీకి కాపుల మద్దతు ఉండడంతో వారు జీర్ణించుకోలేకపోతు న్నార న్నారు.కూటమి నుండి కాపులను దూరం చేసేందుకు వైసిపి విఫల యత్నం చేస్తుందన్నారు.కుల రాజకీయాలతో లబ్ధి పొందాలని కుట్రలు పన్నుతున్నారన్నారు.చిరంజీవిని ఏదో అనేశారని పోస్టులు పెడుతున్నారని,ఆయనంటే తమకెంతో అభిమానమని స్పష్టం చేశారు.టీ కప్పులో తుఫాను సృష్టించాలనే భ్రమను విడనాడాలన్నారు.గతంలో అసెంబ్లీలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని,నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజాలు ఎటువంటి వ్యాఖ్యలు చేశారో అందరికీ తెలుసునన్నారు.బాలకృష్ణ వ్యాఖ్యలను వైసిపి నాయకులు తప్పు పట్టడం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లు ఉందని ఎద్దేవా చేశారు.అనంతరం టిడిపి రాజంపేట పార్లమెంటరీ మైనార్టీ అధికార ప్రతినిధి అన్వర్ బాషా మాట్లాడుతూ తన తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి నటవారసత్వాన్ని పునికి పుచ్చుకొని నటనలో,ఇండో – అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్నారని కొని యాడారు.ఎక్కడో అమెరికాలో ఉంటూ పంచి ప్రభాకర్ అనే వ్యక్తి బాలకృష్ణపై అసభ్యకర పోస్టులు పెడుతు న్నారని,ఆయన ఏ మూలన దాక్కుని ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.బాలకృష్ణపై అవసరమైతే ప్రాణాలు ఇస్తామని స్పష్టం చేశారు.గతంలో అసెంబ్లీ సాక్షిగా నారా భువనేశ్వరిని అసభ్యంగా మాట్లాడినప్పుడు వైసీపీనాయకులురాక్షసానందంపొందడం వారి మనస్తత్వా నికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా వైసీపీ శ్రేణులు బుద్ధి తెచ్చుకుని,ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మానుకొని రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని హితవు పలికారు.

# గుర్రం జాషువా స్ఫూర్తితో ముందుకు వెళ్దాం




పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట,మేజర్‌న్యూస్ : విశ్వమానవ సమానత్వం గురించి గర్జించిన కవి చక్రవర్తి, దళిత వర్గ జ్వాలా స్ఫూర్తి పద్మభూషన్ గుర్రం జాషువా జయంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళులు రాజంపేటలోని జిఎంసీ కళ్యాణమండపం నందు బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన గుర్రం జాషువా 131వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సామాజిక అసమానతలు రూపుమాపడానికి తన రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసిన గొప్ప కవి అని వారన్నారు. వారు చిన్నతనం నుండి ఎన్నో విడుదలకు ఎదుర్కొని విశ్వమానవ సోభ్రాతృత్వం కోసం తన రచనల ద్వారా ఎంతో ప్రయత్నించారని ,అందుకే వారికి నవయుగ చక్రవర్తి అని బిరుదును అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తులుగా విచ్చేసిన గంగనపల్లి వెంకటరమణ పిసి రాయుడు కాకర్ల రాముడు పి శ్రీనివాసులు మాట్లాడుతూ వారి జీవిత చరిత్ర వార రాసిన రచనలు వాటిలో ముఖ్యమైన రచనలు విరుదొసి ముంతాజ్ మహల్ కాంద సేవలు గబ్బిలం లాంటి అనేక నవలల నుంచి ఎన్నో విషయాలు మనకు దొరక పడతాయని వారన్నారు విశ్వ మానవ సమానత్వం గురించి గర్జించిన కవి చక్రవర్తి దళిత వర్గ జ్వాల స్ఫూర్తి గుర్రం జాషువా అని వారు అన్నారు గుణం లేని వాడు కులం గొడుగు పడతాడు పసలేనివాడు ప్రాంతం వసతు తాడు జనులంతా ఒక కుటుంబం జగమంతా ఒక నిలయం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మరో అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పిటిసి శివరామరాజు మాట్లాడుతూ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ సమాజంలో అసమానతలు మాపడానికి గుర్రం జాషువా ఎంతో ప్రయత్నం చేశారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేటలోని పండితులు కవులు కళాకారులు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చితికి పోతున్న బతుకులు మా నివాసాలు ఇక్కడే

■ ఎక్కడ కాస్త చోటిస్తే అక్కడే బతుకుతాం ■ చెత్తలో ప్లాస్టిక్ బాటిల్లు సేకరణలో వారి బ్రతుకులు







చిట్వేలి, మేజర్‌న్యూస్ : మా బ్రతుకులు ఇంతే అన్ని ఉన్న ఏమీ లేనట్లు బతకాలి ఇక్కడే వండుకోవాలి ఇక్కడే పడుకోవాలి ఇక్కడే తినాలి ఇక్కడే బ్రతకాలి ఇవే మా బ్రతుకులు చెత్త ఉన్నచోట వాటిలో పడవేసిన ప్లాస్టిక్ బాటిల్లు వేస్ట్ సామాన్ సేకరించి కోటగడుపుకుంటున్నాం అంటూ చిట్వేలిలో బాటలు చెత్తలో పడవేసిన వాటిని సేకరించి బ్రతుకుతున్న బ్రతుకు జీవుడా అంటూ ఉన్నామని ఆ నిరుపేదలు వారి మాటలు ఇలా ఉన్నాయి. ఆదివారం, మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ఒక కుటుంబం పాత ఆటో నాలుగు ప్లాస్టిక్ గోరాలు వండుకునేందుకు రెండు దబెర్లు ఇదే వారి జీవనం ప్రొద్దున లేయగానే చెత్త ఏరుకునేందుకు పోరుబాట చేస్తారు. మా ఊరు నెల్లూరు జిల్లాలోని పొదలకూరు, సమీపాన ఓ చిన్న గ్రామం బ్రతుకుతెరువు కోసం చిట్వేలికి వచ్చాం సుమారు 20 సంవత్సరాల నుండి ఇక్కడే జీవనం సాగిస్తున్న చిట్వేలి మండలంలో చెత్తలో పడవేసిన వాటిని ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నామని మాలాంటివారు ఎంతోమంది ఉన్నారని వారి ఆవేదన వ్యక్తపరిచారు. ఉండను ఇల్లు లేదు వాన వచ్చిన ఎండ వచ్చిన అక్కడే జీవనం సాగిస్తామని మాకు గట్టుమీద పల్లి ,గ్రామంలో కాస్త చోటు ప్రభుత్వం తరుపున ఇప్పిస్తే మంచిదని మాకు ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఉన్నాయని అన్నీ ఉన్న ఏమి చేయలేని బ్రతుకు మాదే అని వారు కన్నీరు మున్నేరు అయ్యా రు. చెత్తలో పారేసిన వాటర్ బాటిల్ పలు రకాల ప్లాస్టిక్ వస్తువులు వాటిని సేకరించి మా పొట్ట గడుపుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే ఒక వైపు తడుస్తూ మరోవైపు పట్ట కప్పుకుంటామని వారు తెలియజేశారు. మా జీవనశైలి మాకే తెలుస్తుంది కానీ మా బాధ మరొకరికి తెలియదు కదా అని వారి ఆవేదనను వెళ్ళబుచ్చారు. మండలంలో ఇలాంటి వారు ఎందరో ఉన్నారు. బ్రతుకు జట్కా బండి లాంటిదని ఇలాంటి వారిని చూసినప్పుడు వారి బాధ వర్ణనాతీతం భగవంతుడా అంటూ కట్టడు మెతుకుల కోసం పడరాని పాట్లు పడుతున్న ఈ బ్రతుకు బతుకుతున్న కుటుంబాలకు ప్రభుత్వం బాసటగా నిలిస్తే వారి జీవితాలు బాగుపడతాయని వారి జీవనశైలిని చూసిన ప్రజలు అంటున్నారు.

# శాకాంబరిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి

మదనపల్లె,మేజర్‌న్యూస్ : నీరుగట్టువారిపల్లెలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా (శరన్నవరాత్రి) ఉత్సవాలు కన్నుల పండుగలా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఆరవ రోజైన ఆదివారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారు శాకాంబరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకము,తీర్థప్రసాద వినియోగము,అమ్మవారికి ప్రత్యేకఅలంకరణ,మహా మంగళహారతిని అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించడం జరిగిం ది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,కమిటీ గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ,గౌరవ ఉపాధ్యక్షులతోపాటు కోశాధికారిరామిశెట్టిరత్నమయ్య,కార్యదర్శి పవన్ కుమార్ పాలకవర్గసభ్యులుమాట్లాడుతూ ఈ ఏడాది అమ్మవారిశరన్నవరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నా యన్నారు.విద్యుత్ దీపాలు, అనేక రకాల పుష్పాలతో ఆలయాన్ని శోభాయ మానంగా అలంకరించడం జరిగిందన్నారు.శ్రీ చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలుపొందాలని ఆకాంక్షిం చారు. అదే విధంగా భక్తులు నవరాత్రి ఉత్సవాలకు పెద్దఎత్తున తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలన్నారు.



# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి..

కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు..



ములకలచెరువు,మేజర్ న్యూస్ : ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి తమ కుటుంబాలకు అండగా ఉంటాడని ఆశించిన ఆ తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెంది తిరిగిరాని లోకాలకు వెళ్లిన విషాదకర సంఘటన తంబళ్లపల్లె మండలంలో వెలుగు చూసింది. వివరాల్లోకెళితే తంబళ్లపల్లె మండలంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ఈ రమేష్ బాబు, శివ కేశవమ్మ ల కుమారుడు ఈ.జశ్వంత్ (21) స్థానికంగా ప్రాథమిక విద్య పూర్తి చేసి అనంతరం ఒంగోలు జిల్లా మార్కా పురంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు.తల్లిదండ్రులఆశయాలకు అనుగుణంగా కష్టపడి పట్టుదలతో చదువు కొనసాగిస్తూ ఆదివారం ఉదయం మార్కాపురంలో తన స్నేహితునితో ద్విచక్ర వాహనంలో వెలుతూ కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. జశ్వంత్ మృతి చెందిన వార్త తెలియడంతోతల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కుప్పకూలిపోయారు. దసరా పండుగకువస్తాననిచెప్పితిరిగిరానిలోకాలకు వెళ్లేవా నాయన అంటూ తల్లి శివకేశవమ్మ అర్ధనాదాలు ప్రతి ఒక్కరి కంట కన్నీరు ఒలికింది. జశ్వంత్ మృతి చెందిన సంఘటన తెలుసుకున్న బంధువులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి జశ్వంత్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# మహా చండి దేవిగా దర్శనమిచ్చిన ఎల్లమ్మ




కలికిరి మేజర్‌న్యూస్: కలికిరి గ్రామ దేవత ఎల్లమ్మ అమ్మవారు ఏడవ రోజున మహా చండి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం గ్రామదేవత ఎల్లమ్మ, సోమేశ్వర ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రులను పురస్కరించుకొని కలికిరి ఎల్లమ్మ ఆలయం చైర్మన్ రెడ్డి వారి అశోక్ రెడ్డి,సోమేశ్వర ఆలయం చైర్మన్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాలైన పూలు, పండ్లు తో ప్రత్యే కంగా అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. శరన్నవరాత్రులు ప్రారంభమైన సందర్భంగా అన్ని ఆలయాల్లో భక్తుల ప్రత్యేకంగా మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు

# భారతీయుల్లో విప్లవ స్ఫూర్తిని నింపిన భగత్ సింగ్

– చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్

మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : పట్టణంలోని దేవత నగర్ ఫోర్త్ క్లాస్ మొదటి బిల్డింగ్ నందు ఉన్నటువంటి చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ సూచనలు మేరకు సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులు విప్లవ వీరుడు ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో భారతీయుల మదిలో దేశభక్తిని రగిలించిన భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా చిన్నారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితరాణి మాట్లాడుతూ భయమనే ఆలోచన నీ మెదడులోకి రానీయకు ఆ ఆలోచన నిన్ను పిరికివాడిని చేస్తాయి.మనుషులను చంపగలరేమో వారి ఆదర్శాలని ఎన్నడు చంపలేరన్న భగత్ సింగ్ మాటల ఒక తూటాలా నాటికి నేటికి యువతలో దేశభక్తిని రగిలిస్తూనే ఉంటుంది.23 సంవత్సరాల వయసులోనే భగత్ సింగ్ ని కాల్చి చంపిన నేటికీ ఆయన స్మరించుకుంటూ ప్రతి ఒక్క భారతీయుని మదిలో ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఉంటూనే ఉంటుందన్నారు.నేటి యువతకి ఆయనే స్ఫూర్తి ఆయనే దిక్సూచి అని భగత్ సింగుని స్మరించుకుంటూ పిల్లల ఉపన్యాసాలతో మరియు పాటలతో గుర్తుచేశారు.





# మదనపల్లె జిల్లా ఏర్పాటు హామీ ఏమైంది...?

**– కూటమి ప్రభుత్వానికి జిల్లా సాధన సమితి సూటి ప్రశ్న – అక్టోబర్ 5న ఉద్యమ సన్నాహక సమావేశాలు**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరునెలల్లోనే,మదనపల్లె జిల్లా ఏర్పాటు చేసి,ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు,అతని తనయుడు మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ ఏమైందని జిల్లా సాధన సమితి కన్వీనర్ పీటీయం శివప్రసాద్ ప్రశ్నించారు.ఆదివారం స్థానిక జి.ఆర్.టి ఉన్నత పాఠశాల నందు మలిదశ మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం జరిగింది.మదనపల్లె జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో బీటీ కళాశాల కరస్పాండెంట్ వై.ఎస్.మునిరత్నం,వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రెడ్డిసాహెబ్,సిపిఐ రాష్ట్ర నాయకుడు తోపు కృష్ణప్ప, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు బి.శ్రీచందు,బహుజన సమాజ్ పార్టీ పుంగనూరు నియోజకవర్గ నాయకుడు అడ్వకేట్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా సాధన కోసం,తొలివిడతలో 633 రోజుల పాటు సాగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా,పరోక్షంగా భాగస్వాములైన అందరికీ అభినందనలు తెలిపి,వారందరినీ మలిదశ ఉద్యమంలోకి ఆహ్వానించడానికి,మదనపల్లె జిల్లా ఉద్యమ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.తొలి విడతలో జరిగిన మదనపల్లె జిల్లా ఉద్యమం,రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపిందని,దీంతో అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, అతని తనయుడు నారా లోకేష్ బాబులు దీనిపై సానుకూలంగా స్పందించారని చెప్పారు.మదనపల్లెలో జరిగిన మినీ మహానాడులోనూ,బెంగళూరు బస్టాండ్ వద్ద జరిగిన ఎన్నికల బహిరంగ సభలోనూ,తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించగా,యువగళం పాదయాత్ర సందర్భంగా పీలేరు,మదనపల్లెల్లో జరిగిన సభల్లో నారా లోకేష్ తమ ప్రభుత్వం రాగానే మొదటి ఆర్నెళ్లలోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని,మదనపల్లె, తంబళ్లపల్లి,పీలేరు,పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేస్తామని,పవిత్ర భూమి మదనపల్లె,జిల్లా కేంద్రంగా ఉంటుందని నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.తొలి విడత ఉద్యమానికి రెట్టింపుఉత్సాహంతోప్రజలుమలిదశ ఉద్యమంలో పాల్గొని ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేశారు.పేస్ బుక్, యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, ఎక్స్,టెలిగ్రామ్,షార్ట్ ఫిలిమ్స్ ద్వారా మదనపల్లె జిల్లా ఆకాంక్షలు ప్రభుత్వానికి తెలియజేయాలని నెటిజెన్లకు పిలుపునిచ్చారు.రాబోయే రెండు నెలల్లోనే మదనపల్లె జిల్లా ఏర్పాటు కావాల్సివుందని, లేకుంటేఆతర్వాత స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విలువడుతుందని, ఎన్నికలు పూర్తవ్వగానే జనగనన మొదలౌతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఆసమయంలో జిల్లా ఏర్పాటు సాధ్యం కాదని చెప్పారు.కావున రాబోయే రెండు నెలల్లోనే మదనపల్లె జిల్లా సాధించుకోడానికి, ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సివుందని,ప్రజలందరూ స్వచ్ఛందంగా ఉద్యమంలో పాలొనాలని కోరారు.మలిదశ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 5 పీలేరులో వీసీకే పార్టీ – భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లెలో, సిపిఐ ఆధ్వర్యంలో బి.కోత్తకోటలో,బహుజన సమాజ్ పార్టీ,బహుజన సేన ఆధ్వర్యంలో పుంగనూరులో మలిదశ ఉద్యమ సన్నాహక సమావేశాలు నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని నాయకులు తెలియజేశారు. ఈసమావేశంలో తంబళ్లపల్లి నాయకులు కె.వి.రమణ, మనోహర్ రెడ్డి,పుంగనూరు నాయకుడు అడ్వకేట్ శ్రీనివాసులు,పీలేరు నాయకుడు నాగరాజు,మదనపల్లె నాయకులు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు,ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, చైతన్య సొసైటీ నిర్వాహకుడు చరణ్,బాస్ నాయకులు పీర్ బాషా,వై.గంగాధర్,తలారి కృష్ణ,జి.వి రమణ,సింగర్ రెడ్డెప్ప,తెట్టు శ్రీనివాసులు,డేగాని రమణ, డి.మోహన తదితరులతోపాటుబహుజనసేన నాయకులు జయన్న, భాను, వెంకీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వైకాపా పెద్దతిప్పసముద్రం మండలం బూత్ కమిటీ అధ్యక్షుడిగా కే.మంజునాథ్ రెడ్డి

**– నియామక ఉత్తర్వులు జారి చేసిన పార్టీ అధిష్టానం**



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** వైకాపా పెద్దతిప్పసముద్రంమండలం బూత్ కమిటీ అధ్యక్షుడిగా పేటీఎం మండలానికి చెందిన కే.మంజునాథ్ రెడ్డిని, నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి వీరిని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా కె.మంజునాథ్ రెడ్డి, మాట్లాడుతూ తమపై నమ్మకంతో నాకు మండల బూత్ కమిటీ అధ్యక్షుడుగా పదవి అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డికి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మండల పరిధిలోని వైసిపిని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని, 2029లో వైఎస్ఆర్సిపిని అధికారంలోకి తీసుకొచ్చి,మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు..



## గోపీని పరామర్శించిన రామ శ్రీనివాస్



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో మడితాడు గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టకింద రాచపల్లిలో సోమల గోపి ఇటీవల అనారోగ్యంతో సుండుపల్లి మరియు రాయచోటి లో ప్రవేట్ ఆసుపత్రిలలో వైద్య చికిత్స కోసం వైద్యాధికారులను సంప్రదించగా వైద్యశాలలో నాసిరకం మందులు ఇవ్వడంతో అవి వాడటం వల్ల రక్తనాళాలు కలుషితమవ్వడంతో ఆరోగ్యం క్షిణించి ప్రాణాపాయ పరిస్థితులలో హుటాహుటిన తిరుపతి ఆసుపత్రిలో చేరి ఉన్నత వైద్యాధికారులచే మెరుగైన చికిత్స నాణ్యమైన వైద్యం అందించడంతో ఆయన ఆరోగ్యం నిలకడగా కుదుటపడడంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్థానిక జనసేన శ్రేణులు మరియు మిత్రబృందంతో వెళ్ళి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన మాజీ సోషల్ జస్టిస్ సభ్యులు షేక్ సలీమ్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా మైనార్టీ నాయకులతో ఎం.ఏ షరీఫ్ సమావేశం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల ప్రత్యేక సలహాదారు ఎం.ఏ.షరీఫ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారం అన్నమయ్య జిల్లాలో పర్యటించారు.ఇందులో భాగంగా తంబళ్లపల్లి నియోజక వర్గం,హార్సిలీహిల్స్ కేంద్రంలో జిల్లాకు చెందిన మైనార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమ య్యారు.ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు మరియు ముస్లిం మైనార్టీ సంక్షేమానికి తీసుకుం టున్నచర్యలపైఆయన వివరణా త్మకంగాచర్చించారు. సంబంధిత శాఖల అధికారులతోసమన్వయం చేసుకుంటూ,జిల్లాలో రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధి గురించి పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చునని,నేను వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో హజ్ కమిటీ స్టేట్ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్, తంబళ్లపల్లె, మదనపల్లి, పుంగనూరు,పీలేరు నియోజకవర్గాలకు చెందిన తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కట్టా పుటాలమ్మ ఆలయంలో విలువైన వస్తువులు చోరీ



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేటలోని కటాపుటాలమ్మ తల్లి ఆలయంలో శనివారం రాత్రి హుండీ, బీరువాలు పగలగొట్టి విలువైన వస్తువులను ఒక్కటి వదలకుండా దొంగిలించారు. దేవుని దగ్గర కూడా దొంగ తనాలు చేస్తూ తాళాలు వేసినా కూడా లెక్క చేయకుండా భయం లేకుండా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.దూరప్రాంతాల నుంచి భక్తులు దర్శించుకునేఈగ్రామదేవత ఆలయం చుట్టూ లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాటుచేయాలనిభక్తులు కోరుతున్నారు.

## నేడు నిత్య పూజేశ్వర ఆలయ హుండీ లెక్కింపు



**ఇన్చార్జి ఈవో శ్రీధర్**

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** లంకమల అభయారణ్యంలో వెలిసిననిత్యపూజేశ్వర ఆలయ హుండీ లెక్కింపు చేపడు తున్నట్లు నిత్య పూజేశ్వర ఆలయ ఇంచార్జ ఈవో శ్రీధర్ తెలిపారు మండలంలోని వం తాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర ఆలయ హుండీ లెక్కింపు సోమవారం ఉదయం 11 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగు తుందని గ్రామస్తులు అధికారులు పాల్గొంటారని తెలిపారు

## రోడ్డుపై మద్యం సేవిస్తున్న యువకులు హల్ చల్

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో అగ్రహారం, పోలీస్ స్టేషన్ సమీపంలోనికొంతమందియువకులు పట్టపగలు నడిరోడ్డుపై మద్యం మత్తులో తూగుతూ కేకలు వేస్తూ హల్చల్ చేస్తున్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీసర్ సమీపంలోకొంతమంది,శివాలయం దిగువ భాగంలో కంపచెట్ల మధ్యలో యువకులుమద్యం సేవించి చేతిలోబీరుబాటిల్లతో హంగామా చేస్తున్నారు. మరికొంతమందిపట్టపగలుగంజాయిసేవిస్తున్నారనిస్థానికులు చెబుతున్నారు.

